


# మనం

చిత్తూరు | తిరుపతి

సోమవారం 13 ఏప్రిల్ 2026

4 పేజీలు





# మే 5వ నుంచి 13 వరకు గంగజాతర




▪ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, ఏప్రిల్ 12,మనం న్యూస్:తిరుపతి తాతయ్యగుంట గంగ జాతర ఆహ్వాన పత్రిక, కరపత్రం, గోడ పత్రికలను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు. మే 5వ తేది రాత్రి చాటింపుతో తాతయ్యగుంట గంగ జాతర ప్రారంభమై మే 13వ తేది తెల్లవారుజామున విశ్వరూప దర్శనంతో ముగుస్తాయని ఆయన వెల్లడించారు. మే 12వ తేది అంగరంగ వైభవంగా గంగ జాతర జరుగుతుందని ఆయన తెలిపారు. గంగజాతర పనులను ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్, పాలకమండలి సభ్యులు నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. తిరుపతితో పాటు చుట్టు పక్కల గ్రామాలతో పాటు రాయలసీమ వ్యాప్తంగా అమ్మవారి ఆశ్శీశ్శుల కోసం జాతర సమయంలో వస్తారని ఆయన తెలిపారు. అమ్మవారి దర్శన భాగ్యం కల్పనలో సామాన్య భక్తులకే పెద్దపీఠవేస్తామని ఆయన చెప్పారు. గంగజాతర ఏర్పాట్లను తాతయ్య గుంట గంగమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్, పాలకమండలి సభ్యులు ఏర్పాట్లు నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతర సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుని పోనున్నట్లు ఆయన తెలిపారు. గంగజాతరను రాజకీయాలకు అతీతంగా నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్ చెప్పారు. రాయలసీమతోపాటు తమిళనాడు, కర్నాటక నుంచి జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. జాతర పనులను పాలకమండలి సమిష్టిగా పర్యవేక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షు రాలు పనబాక లక్ష్మి, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ లు, శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, జేబి శ్రీనివాస్, పులుగోరు మురళీ, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ వి ఎం శ్రీధర్, కంకణాల రజనీకాంత్, జలపోతు చంద్ర, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి,పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై నెల దర్శన కోటా విడుదల వివరాలు



తిరుమల, ఏప్రిల్ 12,మనం న్యూస్:2026 జూలై నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను ఏప్రిల్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.21న ఆర్జిత సేవా టికెట్ల విడుదలకల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.వర్చువల్ సేవల కోటా విడుదలవర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదలఅంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.శ్రీవాణి దర్శన కోటా విడుదలశ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా...వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయ నుంది. తిరుమ ల , తిరుపతిలలో గదుల కోటా విడుద ల ... తిరుమ ల , తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.టిటిడి వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు





తిరుమల, ఏప్రిల్ 12,మనం న్యూస్:తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.ఆదివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,రాజ్యసభ ఎంపీ బీదా మస్తాన్రావు, బిజెపి నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి,సినీ నటి ప్రేమ వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శేష వస్త్రంతో తీర్థప్రసాదాలను అందజేశారు.

## తిరుపతిలో అట్టహాసంగా
# క్షత్రియ సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

▪ అధ్యక్ష కార్యదర్శులుగా కొండూరు అశోక్ రాజు, నారాయణ బాబు





తిరుపతి, ఏప్రిల్ 12,మనం న్యూస్:తిరుపతిలో అట్టహాసంగా జరిగిన రాష్ట్ర క్షత్రియ సేవా సంఘం నూతన కార్యవర్గం కార్యక్రమం. తిరుపతిలోని రేణిగుంట రోడ్ లోని ఎం కనెక్షన్ హాల్ నందు రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం అందరి సభ్యుల మధ్యన ఆనందాల నడుమ జరిగింది. అధ్యక్షుడిగా సిద్ధార్థ విద్యాసంస్థల యజమాని కొండూరు అశోక్ రాజు, జనరల్ సెక్రెటరీగా నారాయణ బాబు, కోశాధికారిగా శివరాజు, గౌరవాధ్యక్షులుగా డా.బలరామరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బీరేంద్రవర్మ, ఆర్గనైజేషన్ సెక్రటరీగా కీర్తిపాటి రాధాకృష్ణ వర్మ, మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నిక కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ,మాజీ టిటిడి జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, తమిళనాడు మరియు కర్ణాటక కు సంబంధించిన రాష్ట్రీయ క్షత్రియ సేవా సమితి సభ్యులందరూ కూడా హాజరు కావడం జరిగింది.తిరుపతిలో నూతనంగా నిర్మాణం కావిస్తున్నటువంటి క్షత్రియ భవన నిర్మాణం పూర్తికి సహకరిస్తూ పలువురు దాతలు విరాళాలు ప్రకటించడం జరిగింది.కార్యక్రమంలో నూతనంగా ఎన్నిక కాబడిన కొండూరు అశోక్ రాజు మాట్లాడుతూ పార్టీలుగాతీతంగా క్షత్రియ సంఘానికి సహాయ సహకారాలు అందించడానికి క్షత్రియ వంశంలో ఉన్నటువంటి పేదలు బడుగు బలహీన వర్గాలకు చేయూతను అందించడానికి సంఘం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.విద్యా వైద్యం ఉపాధి రంగాలలో కచ్చితంగా కొత్తగా ఎన్నికైన సంఘం క్షత్రియ బడుగు బలహీన వర్గాల్లో ఉన్న వారందరికీ వారి తోడ్పాటు అందించి కృషి చేయాలని మరొక ముఖ్యఅతిథిగా పాల్గొన్న గత తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్ రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు లోకేష్ వర్మ తెలిపారు. ప్రస్తుతం విద్యుత్ శాఖలో క్షత్రియ బ్రాహ్మణ వైశ్య కులాలు సంఘటితంగా ఏర్పాటు చేసుకున్నటువంటి సంఘం బలవపైతమవుతుందని ఇతర అన్ని డిపార్ట్మెంట్లో కూడా ఉద్యోగులు అదే రీతిన సంఘం ఏర్పాటు చేసుకొని క్షత్రియ సంఘానికి క్షత్రియకుల వికాసానికి తోడ్పడాలని కార్యవర్గ సభ్యులు దొమ్మరాజు భాస్కర్ రాజు తెలిపారు. రాబోవు రోజుల్లో రాజకీయాలకు అతీతంగా క్షత్రియులు ప్రతి ఒక్కరు ఐక్యమత్యంతో ఏక వాక్య తీర్మానంతో ముందుకెళుతూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరూ కోరారు.ముఖ్య అతిథి శ్రీనివాసరాజు.IAS వారు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి తరతరమ భేదాలు లేకుండా అందరూ కృషి చేయాలని వారు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎప్పటికైనా అందరి శ్రేయస్సు కోరుతూ మనం ముందుకు వేయాలని పిలుపునిచ్చారు.



## పర్యాటక ప్రాభవం..
# పతనంతో సతమతం

▪ శాఖను చుట్టుముట్టిన కష్టాలు

▪ ప్రక్షాళన చేయకపోతే ఉనికికే ప్రమాదం

▪ ప్యాకేజీలు లేక గ్యారేజీకే పరిమితమైన బస్సులు

తిరుపతి : రాష్ట్రంలో పర్యాటకశాఖ ఆర్థిక అవసరాలు తీర్చేస్థాయికి ఎదిగిన తిరుపతి పర్యాటక డివిజన్ ఒక్కసారిగా కుప్పకూలి దినదినగండంగా నడుస్తోంది. జిల్లాలోని ప్రముఖ ఆలయాలు, ప్రకృతి రమణీయ, చారిత్రక ప్రదేశాలేవీ ప్రస్తుతం ఆ శాఖను ఆదుకోలేకపోతున్నాయి. వందశాతం అభివృద్ధికి అవకాశాలున్నా అసలు ఆ విభాగమంటూ జిల్లాలో ఉందా? లేదా? అనేలా పరిస్థితులు తయారు కావడంపై పర్యాటకుల నుంచి ఆవేదన వ్యక్తమవుతోంది.

**సందర్శనీయ ప్రాంతాలెన్నో**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి, హార్సిలీహిల్స్, శ్రీకాళహస్తి, కుప్పం, చంద్రగిరి కోట, కైలాసనాథ కోన, పులిగుండు ప్రాంతాలకు పర్యాటకశాఖ సేవలు విస్తరించాయి. తాజాగా శ్రీహరికోట, వలసపక్షుల సంరక్షణ కేంద్రం నేలపట్టు జతచేరింది. ప్రధానంగా తిరుమల దర్శన ప్యాకేజీలు, స్థానికాలయాల సందర్శనం నుంచి అధిక ఆదాయం వచ్చేది. రిసార్టులు, కాటేజీలు, అద్దె గదులు, సమావేశ మందిరాలు, హోటళ్లు, ఇతర సదుపాయాల ద్వారా ఆదాయం తోడయ్యేది.

**ముఖ్యమంత్రి ఆకాంక్ష ఇలా..ముఖ్యమంత్రి ఆకాంక్ష ఇలా..**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాకు వచ్చే యాత్రికులు కనీసం రెండురోజులపాటు తిరుపతిలో బసచేసేలా ప్రణాళికలు సిద్ధం చేసే ఆచరణలోకి తీసుకురావాల్సి ఉంది. ్రి ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం.. హోమ్ స్టేలు, కారవ్యాన్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం.. తీరప్రాంతంలో మరిన్ని రిసార్టులు, వసతులు అందుబాటులోకి తెచ్చి పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడం.

**దర్శనం ప్యాకేజీలే ప్రాణం**

వైకాపా పాపాలతో తితిదే దర్శన ప్యాకేజీలు రద్దు కావడం పర్యాటకశాఖను కోలుకోలేని దెబ్బతీసింది. అన్ని రూపాల్లో నెలకు రూ.3 కోట్లవరకు వచ్చే ఆదాయం ప్రస్తుతం రూ.కోటి దాటని దుస్థితి. డివిజన్ కు 30 వరకూ అత్యాధునిక బస్సులు, ఇతర వాహనాలు అందుబాటులో ఉండగా తిరుపతి నుంచి కోయంబత్తూరు, చెన్నై, బెంగళూరు, మదురై, కుంభకోణం తదితర ప్రాంతాల నుంచి ప్యాకేజీల రూపంలో పర్యాటకులను తీసుకువచ్చేవి. ప్యాకేజీలు లేక రెండు బెంజ్, ఐదు ఓల్వో, 8 నాన్ ఏసీ, 6 హైటెక్ బస్సులతోపాటు ఏడు మినీ బస్సులు ప్రత్యేక పర్వదినాలు, స్థానికాలయాల దర్శనాలతో సరిపెడుతున్నాయి.

# వసతిగృహాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

▪ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులు



చిత్తూరు : సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి విద్యార్థికి సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించనుంది. ప్రస్తుత విద్యా సంవత్సరం ఈనెల 23న ముగియనుంది. ఈ లోపు వైద్య పరీక్షలు చేయించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. వైద్యులు, కమిటీల బాధ్యులు వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయించనున్నారు.వసతి గృహాలు, గురుకులాలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో వసతులు, సమస్యలు, విద్యార్థులకు అందుతున్న సేవలు, వారి ఆరోగ్య స్థితిని తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం జాయింట్ ఇన్స్ ఫెక్షన్ కమిటీ(జేపీసీ)ని నియమించింది. కమిటీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ, మున్సిపల్ ప్రజారోగ్యశాఖ అధికారి, పంచాయతీ రాజ్ శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారులు సభ్యులుగా ఉంటారు. వారి పరిధిలో వసతి గృహాల్లో పర్యటించి వారి సమక్షంలో విద్యార్థులకు పరీక్షలు చేయించనున్నారు. ప్రతి విద్యార్థికి సమగ్ర వైద్య పరీక్షల నిర్వహణకు ప్రత్యేక హెల్త్ యాప్ ను రూపొందించారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలు అందులో నమోదు చేయనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం జేపీసీలు విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించనున్నాయి. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలతో పిల్లల ఆరోగ్యంపై భరో సా కల్పించనున్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

చిన్నగొట్టిగల్లు మండలం, చిట్టే చర్ల పంచాయతీ, దాసరిగూడెం లో స్థిర కాపురస్తుడైన రొండా చిన్నబ్బ కుమారుడు రొండా వెంకటాచలపతి అను నేను భాకరాపేట నుండి తిరుపతికి వెళ్లుతున్నను మార్గమధ్యంలో భాకారపేట గ్రామ పంచాయతీ లో నా పేరట ఉన్న 1419/2025 ఇంటి రిజిస్ట్రేషన్ లింక్ డాక్యుమెంట్ నందు 118/2019 సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ ను పోగొట్టుకొని ఉన్నాను. ఈ డాక్యుమెంట్లు దొరికిన వారు దయచేసి ఆర్. వెంకటాచలపతి (సెల్ నెంబర్) 8639257139 కు తెలియ పరచి ఇవ్వగలరని మనవి చేస్తున్నాను.

## చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి



పూతలపట్టు ఏప్రిల్ 12 మనం న్యూస్: గుర్తు తెలియని వ్యక్తి శనివారం రాత్రి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు పూతలపట్టు సీఐ గోపి ఆదివారం తెలిపారు కథల మేరకు శనివారం రాత్రి 10 గంటల సమయంలో పూతలపట్టు మండలం , ఎర్ర చెరువుపల్లి గ్రామమునకు సమీపమున చిత్తూరు పీలేరు హైవే రోడ్డు పక్కన గల చెట్టుకు ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి వయసు 60- 65 సంవత్సరాలు గల వ్యక్తి ఉరివేసు కొని చనిపోవడం జరిగినది. మృతుడు కట్టుకొని ఉన్న పట్టు పంచతో ఉరి వేసుకున్నట్లు ఆనవాళ్లు తెలుస్తూ ఉన్నదిఈ విషయంగా పూతలపట్టు పోలీస్ స్టేషన్ నందు Cr.No. 35/2026 U/Sec 194 కేసు నమోదు చేయడం జరిగినది. మృతుడు బ్లూ కలర్ షర్టు తెల్లటి టవల్ తల వెంట్రుకలు గడ్డము తెలుపుగా ఉంది మృతుడు బంధువులు ఎవరైనా ఉంటే పూతలపట్టు పోలీస్ స్టేషను సంప్రదించాలని సిఐగోపి కోరారు

## కాణిపాకంలో 14న తమిళ నూతన సంవత్సర వేడుకలు



పూతలపట్టు కాణిపాకం ఏప్రిల్ 12 మనం న్యూస్: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో 14వ తేదీ మంగళవారం తమిళ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో పెంచల కిషోర్ ప్రకటనలో తెలియజేశారు 14వ తేదీ ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు చెప్పారు అదే రోజు ఆలయంలో నిర్వహించే అన్ని అర్చక సేవలో రద్దు చేయబడతాయని తెలిపారు ఉదయం స్వామివారికి కళ్యాణోత్సవం గణపతి హోమం ప్రత్యేక అభిషేకం చందన అలంకరణఉంజెల్ సేవఏకాంత సేవ మినహా అన్ని సేవలు చేయబడును ఉభయదారులచే గ్రామోత్సవం జరుగుతున్నట్లు తెలియజేశారు భక్తులు సహకరించాలని కోరారు.

## ఆశాభోస్లే మృతి సంగీత ప్రపంచానికి తీరని లోటు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి



దేశం గర్వించదగ్గ దిగ్గజ నేపథ్య గాయకురాలు, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత ఆశాభోస్లే (92) కన్నుమూయడం భారతీయ సంగీత ప్రపంచానికి పూడ్చలేని తీరని లోటని సీఐటీయూ (CITU) రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కందారపు మురళి ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఆదివారం విడుదల చేసిన ఈ పత్రికా ప్రకటనలో ఆయన ఆశాభోస్లే గారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పలు విషయాలు వెల్లడించారు. ఎనిమిది దశాబ్దాలకు పైగా తన అద్భుతమైన గాత్రంతో, పదివేలకు పైగా పాటలతో యావత్ దేశ ప్రజలను ఉర్రూతలూగించిన ఆశాభోస్లే మరణం యావత్ కళా లోకాన్ని శోకసంద్రంలో నెట్టేసిందని ఆయన పేర్కొన్నారు.హిందీ, తెలుగు సహా ఎన్నో భారతీయ భాషల్లో వైవిధ్యభరితమైన గీతాలను ఆలపించి, సంగీత ప్రియుల హృదయాల్లో ఆమె చెరగని ముద్ర వేశారని ఆయన కొనియాడారు. దేశం ఒక గొప్ప కళాకారిణిని కోల్పోయిందని, అయితే ఆమె పాడిన పాటలు ఎప్పటికీ అజరామరంగా నిలిచిపోతాయని అన్నారు.కార్మిక వర్గం పక్షాన, సీఐటీయూ తరపున ఆశాభోస్లే గారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, కోట్లాది మంది అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని కందారపు మురళి పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తి దేవస్థానంలో కొత్త ఆన్లైన్ సేవ ప్రారంభం



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12, మనం న్యూస్ :ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం మరో ఆధునిక సేవ అందుబాటులోకి వచ్చింది. దర్శనం టిక్కెట్ల కోసం క్యూల్లో ఎక్కువసేపు వేచి ఉండే ఇబ్బందులను తగ్గించేందుకు దేవస్థానం అధికారులు టెంపుల్ టికెట్ వెండింగ్ మెషీన్స్ (TTVM) ను ప్రారంభించారు.ఈ యంత్రాల ద్వారా భక్తులు స్వయంగా టచ్ స్క్రీన్ సాయంతో తమకు అవసరమైన దర్శనం రకాన్ని ఎంపిక చేసుకుని, నగదు లేదా డిజిటల్ విధానంలో చెల్లింపు చేసి వెంటనే టిక్కెట్ పొందవచ్చు.ఈ సదుపాయం వల్ల క్యూల్లో గడిపే సమయం గణనీయంగా తగ్గడంతో పాటు, టిక్కెట్ల పంపిణీ ప్రక్రియ వేగవంతం అవుతుంది. భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.భక్తులు ఈ ఆధునిక సేవను వినియోగించుకుని సులభంగా దర్శనం పొందాలని కోరారు.

## వినాయక స్వామిని దర్శించుకున్న గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి



పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 12 మనం న్యూస్: వరసిద్ధివినాయక స్వామినీ ఆంధ్రప్రదేశగ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని ఆదివారం దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడుఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సిఎఫ్ఓ నాగేశ్వర రావు, ఆలయ సూపర్డెంట్ వాసు, చిత్తూరు ఆర్.ఎం విష్ణు చరణ్, కాణిపాకం మేనేజర్ శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ కి రూ.లక్ష 116 విరాళం



పూతలపట్టు కాణిపాకం ఏప్రిల్ 12 మనం న్యూస్ :శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నిత్య అన్నదాన ట్రస్ట్ కి దాత ఒక లక్ష 116 రూపాయలు విరాళాన్ని ఆదివారం ఆలయ అధికారులకు అందించారుదాత శరణ్ వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్ చెందినవీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం

# నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం






రాష్ట్రీయ క్షత్రియ సేవా సంగం తిరుపతి, కార్యనిర్వాహ కమిటీ ప్రమాణస్వీకారం తిరుపతిలో అట్టహాసంగా జరిగింది. ఈరోజు తిరుపతిలోని రేణిగుంట రోడ్ లో గల ఎం కనెక్షన్ హాల్ నందు రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం అందరి సభ్యుల మధ్యన ఆనందాల నడుమ జరిగింది.అధ్యక్షుడిగా సిద్ధార్థ విద్యాసంస్థల యజమాని కొండూరు అశోక్ రాజు, జనరల్ సెక్రెటరీగా నారాయణ బాబు, కోశాధికారిగా శివరాజు, గౌరవాధ్యక్షులుగా Dr.బలరామరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బీరేంద్రవర్మ, ఆర్గనైజేషన్ సెక్రటరీగా కీర్తిపాటి రాధాకృష్ణ వర్మ, మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నిక కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ గత తిరుమల తిరుపతి దేవస్థానముల జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరాజు గారు హాజరు కావడం జరిగింది. కార్యక్రమానికి తమిళనాడు మరియు కర్ణాటక కు సంబంధించిన రాష్ట్రీయ క్షత్రియ సేవా సమితి సభ్యులందరూ కూడా హాజరు కావడం జరిగింది. తిరుపతిలో నూతనంగా నిర్మాణం కావిస్తున్నటువంటి క్షత్రియ భవన నిర్మాణం పూర్తికి సహకరిస్తూ పలువురు దాతలు విరాళాలు ప్రకటించడం జరిగింది. కార్యక్రమంలో నూతనంగా ఎన్నిక కాబడిన కొండూరు అశోక్ రాజు మాట్లాడుతూ పార్టీలుగాతీతంగా క్షత్రియ సంఘానికి సహాయ సహకారాలు అందించడానికి క్షత్రియ వంశంలో ఉన్నటువంటి పేదలు బడుగు బలహీన వర్గాలకు చేయూతను అందించడానికి సంఘం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. విద్యా వైద్యం ఉపాధి రంగాలలో కచ్చితంగా కొత్తగా ఎన్నికైన సంఘం క్షత్రియ బడుగు బలహీన వర్గాల్లో ఉన్న వారందరికీ వారి తోడ్పాటు అందించి కృషి చేయాలని మరొక ముఖ్యఅతిథిగా పాల్గొన్న గత తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్ రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు లోకేష్ వర్మ తెలిపారు. ప్రస్తుతం విద్యుత్ శాఖలో క్షత్రియ బ్రాహ్మణ వైశ్య కులాలు సంఘటితంగా ఏర్పాటు చేసుకున్నటువంటి సంఘం బలవపైతమవుతుందని ఇతర అన్ని డిపార్ట్మెంట్లో కూడా ఉద్యోగులు అదే రీతిన సంఘం ఏర్పాటు చేసుకొని క్షత్రియ సంఘానికి క్షత్రియకుల వికాసానికి తోడ్పడాలని కార్యవర్గ సభ్యులు దొమ్మరాజు భాస్కర్ రాజు తెలిపారు. రాబోవు రోజుల్లో రాజకీయాలకు అతీతంగా క్షత్రియులు ప్రతి ఒక్కరు ఐక్యమత్యంతో ఏక వాక్య తీర్మానంతో ముందుకెళుతూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరూ కోరారు. ముఖ్య అతిథి శ్రీనివాసరాజు.IAS వారు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి తరతరమ భేదాలు లేకుండా అందరూ కృషి చేయాలని వారు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎప్పటికైనా అందరి శ్రేయస్సు కోరుతూ మనం ముందుకు వేయాలని పిలుపునిచ్చారు.

# మే10న కురుబ సంఘం సర్వసభ్య సమావేశం

- రాజకీయంగా ఎదగాలి.
- సౌత్ ఇండియా కురుబ సంఘం నాయకులు జబ్బల శ్రీనివాసులు
- నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీలు.
- రాజకీయంగా ఎదగాలి.




తిరుపతి ప్రెస్ క్లబ్ ఏప్రిల్ 12 మనం న్యూస్ : మే నెల పదో తేదీన సౌత్ ఇండియా కురుబ సంఘం సర్వసభ్య సమావేశం ను రామ తులసి కళ్యాణ మండపంలో నిర్వహించనున్నామని సౌత్ ఇండియా కురుబ సంఘం నాయకులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ సౌత్ ఇండియా కురుబ, కురుమ,కురుంబన్, గురువాహన్,దంగర్ సంగం వివిధ పేర్లతో పిలవబడే జాతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రాలలో, శ్రీధర్ పేర్లతో పిలవబడుతున్న కురుబల ఐఖ్యత కోసం, సమిష్టి కృషితో క్షేత్ర సాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నామని,కురుబ కురుమ సౌత్ ఇండియా రాష్ట్ర నాయకులు జబ్బల శ్రీనివాసులు చెప్పారు. మొదటగా కురుపులను గుర్తించింది వైఎస్ఆర్సిపి నాయకులు జగన్ మోహన్ రెడ్డి గుర్తించి రెండు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ టికెట్ కేటాయించడం, యువ నాయకులు నారా లోకేష్ పాదయాత్రలో కురుపులను గుర్తించి గత ప్రభుత్వం కంటే మిన్నగా కురుబ ల అభివృద్ధి కోసం సీట్ల కేటాయిస్తామని, రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని రెండు ఎంపీ, టికెట్లు రెండు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించడం పట్ల ఇరువురికి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

మా పోరాట ఫలితంగానే ఇప్పుడు కురుపులకు నామినేటెడ్ పదవులు గాని, ఎమ్మెల్యే గాని,ఎంపీ సీట్లు గాని,ప్రభుత్వాలు కేటాయిస్తున్నాయి అంటే, కురుబల పోరాట ఫలితంగానే జరిగాయని దెబ్బల శ్రీనివాసులు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి వేలాది మంది ఈ సర్వసభ్య సమావేశానికి హాజరుకానున్నారని, రాజకీయ ప్రాతినిధ్యం కురుపులను గుర్తింపు తీసుకువచ్చేలా కృషి చేస్తామన్నారు.తిరుమలలో భక్త కనకదాసు మఠం కేటాయించడంలో ప్రభుత్వం చొరవ తీసుకొని స్థలం కేటాయించాలని రెడ్డి కుమార్ గౌడ్ కోరారు.తిరుపతి చుట్టుపక్కల పది కిలోమీటర్ల పరిధిలో కురుబ కులస్తులకి కురుబ భవన్ కోసం స్థలం కేటాయించాలని కోరారు. స్థలం కేటాయించని పక్షంలో తానే ప్రభుత్వ వ్యాల్యూ ప్రకారం భూమిని కేటాయిస్తే ప్రభుత్వానికి మార్కెట్ విలువ చెల్లించి తామే నిర్మించుకుంటామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో సౌత్ ఇండియా నాయకులు జబ్బల శ్రీనివాసులు,లాయర్ రవిశంకర్,రెడ్డి కుమార్ గౌడ్, రమణ,ఆడిటర్ ఆనంద్, అన్నమయ్య జిల్లా నాయకులు ఈశ్వరయ్య,కొల్లే ఇంద్ర కుమార్,గుడి రామాంజనేయులు, తంబళ్లపల్లి సర్పంచ్ శ్రీనివాసులు,కురుబ సంఘం యువ నాయకులు గుడి శివ తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వ చొరవతోనే శక్తి క్షేత్రంబోయ

# కొండ గంగమ్మ దేవస్థానం వార్షిక ఆదాయం పెరుగుదల



చౌడేపల్లి మార్చి 12 మనం న్యూస్: కూటమి ప్రభుత్వ చొరవతోనే శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయ వార్షిక ఆదాయం పెరిగినట్లుగా స్థానికులు అంటున్నారు ఆదివారం బోయకొండ గంగమ్మ ఆలయ పరిపాలన భవనంలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వార్షిక ఆదాయ ఆలయ అభివృద్ధిపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు ఈ వార్షిక ఆదాయం సంవత్సర కాలంలో రూ 12 కోట్ల నుంచి 16 కోట్లు ఆదాయంగా సమకూరినట్లు ఆయన వివరించారు బోయకొండ దేవస్థానంలో వివిధ వనరుల ద్వారా అత్యధిక సంఖ్యలో ఆలయం పెరగడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా భక్తులు ఆకర్షితులై కూటమి ప్రభుత్వం బోయకొండ దేవస్థానం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లుగా దీనిని బట్టి అర్థమవుతుంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డీసీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ బాబులు రాష్ట్రంలోనే శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోనే దినదినాభివృద్ధి చెందుతున్నట్లుగా స్థానికులు అభివర్ణిస్తున్నారు దేవస్థానం వార్షిక ఆదాయం పెరుగుదలకు కూటమి ప్రభుత్వం చేపట్టిన విధానాలు వాటిని చేరవేయడంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం మండల నాయకత్వం చేసిన కృషి వర్ణనాతీతమని ఈవో ఉపకరించిన ఏకాంబరం చెప్పారు బోయకొండ సమీపంలోని భవాని నగర్ గంగాపురం ఆలయం కొండ కింద నుంచి మెట్ల మార్గం పుష్కరిణి పెద్ద భోగం చిన్న భోగం అమ్మవారి సన్నిధానంలోని క్యూలైన్ల ఆధునీకరణ యాత్రికుల వాహనాల కోసం పార్కింగ్ స్థలం వీటన్నింటిని మించి పర్యాటక కేంద్రంగా మార్చేందుకు స్థల సేకరణ వంటివి సంవత్సర కాలంలోనే జరిగాయి సంవత్సర కాలంలో బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ 5.33 కోట్ల రూపాయలు అమ్మవారికి కానుకలుగా సమర్పించారు ఈ విధంగా ఆదాయం పెరగడానికి అధికారులు తెలుగుదేశం పార్టీ మండల నాయకత్వం కృషి ఉందని తెలుస్తోంది కూటమి ప్రభుత్వ హయాంలోనే బోయకొండ గంగమ్మ దేవస్థానం నైసర్గిక స్వరూపం మారిందని ఇదేవిధంగా యాత్రికుల సంఖ్య పెరిగిందని పలువురు అంటున్నారు బోయకొండ దేవస్థానంలో జరుగుతున్న ప్రతి కార్యక్రమంలోనూ కూటమి ప్రభుత్వ మండల నాయకత్వం చొరవచూపి ఎలాంటి అవినీతి అక్రమాలకు చోటు లేకుండా చేయడం వలన దేవస్థానానికి వార్షిక ఆదాయం అధిక సంఖ్యలో నిధులు సమకూర్చినట్లుగా తెలుస్తోంది దేవస్థానంలో అభివృద్ధి ప్రక్షాళన చేయడంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకత్వం సఫలీకృతం అయినందునే బోయకొండ దినదిన అభివృద్ధి జరుగుతుందని పలువురు అంటున్నారు కొండ కింద యాత్రికుల వసతి గృహాలు మౌలిక వసతుల కల్పన వంటివి స్వీయ పర్యవేక్షణలో జరుగుతుండడం విశేషం ఇలాంటి చర్యలు తీసుకోవడం వల్ల రానున్న కాలంలో బోయకొండ మరిన్ని అభివృద్ధి జరుగుతుందని యాత్రికులు అంటున్నారు వార్షిక ఆదాయం పెరిగినందుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి దేవస్థానం అధికార వర్గానికి సహకరిస్తున్న స్థానికులను అభినందించారు




## డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12,మనం న్యూస్. డా" బి.అర్.అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్నాయకులు అంబేద్కర్ భవన్ కమిటీ జయంతి పోస్టర్లను ఆవిష్కరించారు.ఏప్రిల్ 14 వ తేది అంబేద్కర్ భవన్ లో జరగబోయే అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ కదిలి రావాల్సిందిగా కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, కర్షక ప్రజా ప్రతినిధులు అధికారులు, తప్పక హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి.శ్రీనివాసులు, వై శ్రీహరి, ఎన్ రామకృష్ణయ్య, జి రామ్మూర్తి, గోపి భాను ప్రకాష్లు పాల్గొన్నారు.



## జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన విజయకుమార్.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12,మనం న్యూస్.ఈ నెల 15వ తేదీ స్కిట్ కాలేజీ వద్ద మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి

పూతలపట్టు ఏప్రిల్ 12 మనం న్యూస్: నూతన వధూవరులను పూతలపట్టు వైసిపి పార్టీ మహిళ విభాగ అధ్యక్షురాలు గౌతి సుబ్బారెడ్డి ఆశీర్వదించారు ఆదివారం , ఉదయం 7.00 గంటలకు, పూతలపట్టు మండలం, పోలవరం పంచాయతీ, వెంకట్రామాపురం గ్రామానికి చెందిన పి. శారద పి. జగన్నాథ్ రెడ్డి కుమారుడు పి. కార్తీక్ రెడ్డ ,బి. నివేదిత గంగాధర మండలం , వీరక నెల్లూరు చెందిన వి. రేణుక బి. ప్రభాకర్ రెడ్డి కుమార్తె చిత్తూర్ఆర్ .ఎల్ .ఎన్ కళ్యాణ మండపం, ఆదివారం ఉదయం వివాహం జరిగింది వివాహన హాజరైన గౌహతి సుబ్బారెడ్డి వధూవరులను ఆశీర్వదించింది పి .ఎస్ .ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## కళ్యాణం..... కమనీయం....


- అనుపల్లెలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



రామచంద్రపురం: మండలంలోని అనుపల్లె గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. శనివారం రాత్రి శ్రీ శ్రీరామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని కమనీయంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ రాముల వారి ఆలయాన్ని పచ్చని పందిళ్లు, మామిడి తోరణాలు, పుష్పాలతో కళ్యాణ వేదికను అలంకరించి శ్రీ సీత సమేత రామ లక్ష్మణ హనుమంత ఉత్సవ విగ్రహాలను పీఠంపై అదృష్టంపజేసి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, భక్త భజనలు, శ్రీరామ నామ సంకీర్తన నడుమ శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం ఉభయ దాతలు నేసనూరు భాస్కర్, విజయలక్ష్మి దంపతులు భక్తులకు అన్న ప్రసాదాలు, పసుపు కుంకుమ బొందారాలు పంపిణీ చేశారు. అనంతరం ఆదివారం తెల్లవారుజామున ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు వసంతోత్సవాలు, తోటోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ప్రముఖ వైద్యులతో ఉచిత శిబిరం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12, మనం న్యూస్ :స్వర్గీయ శ్రీ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా శ్రీకాళహస్తిలో ఉచిత నొప్పి నివారణ వైద్య శిబిరం నిర వ్వహించ నున్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరంలో ప్రముఖ అంతర్జాతీయ వైద్య నిపుణులు పాల్గొని,




దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స అందించనున్నారు.ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్, చెన్నైకు చెందిన డా. రవి కృష్ణ కలతూర్ మరియు యూనివర్సిటీ ఆఫ్ మిచిగాన్, USA కు చెందిన డా. శ్రీనివాస్ చిరవూరి పాల్గొననున్నారు.ఈ ఉచిత వైద్య శిబిరం ఏప్రిల్ 15, 2026 (బుధవారం) న ప్రభుత్వం ఏరియా ఆసుపత్రి, శ్రీకాళహస్తిలో నిర్వహించబడుతుంది.

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఆరోగ్య సమస్యలకు పరిష్కారం పొందాలని నిర్వాహకులు కోరారు.

## తిరుపతి పర్యటనలో నందమూరి బాలకృష్ణకు ఘన స్వాగతం



రేణిగుంట, ఏప్రిల్ 12,మనం న్యూస్ :ప్రముఖ సినీ నటుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత మరియు హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ తిరుపతిలో జరిగే వివాహ కార్యక్రమంలో పాల్గొనడానికి ఆదివారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి, బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో "స్కందా కాఫీ కేఫ్" ఘన ప్రారంభం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12, మనం న్యూస్: పట్టణంలో వీఎంసీ థియేటర్ ఎదురుగా స్కందా కాఫీ కేఫ్ను ఆదివారం ఉదయం వైభవంగా ప్రారంభించారు. స్వచ్ఛతతో పాటు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పాల ఉత్పత్తులతో ఈ కేఫ్ను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు.అగ్రికల్చర్ శాఖలో అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేస్తున్న మణి కుమారుడు ఫణి కుమార్ హోటల్ మేనేజ్మెంట్ పూర్తి చేసి ఈ వ్యాపారాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ



తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి పాల్గొని, ఫణి కుమార్ను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, స్నేహితులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి ఇన్ఫర్మేషన్ కమిషనర్ గాజుల ఆదెన్న

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ గాజుల ఆదెన్న కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంను ఆదివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.కె. వెంకటేశులు వారిని సాదరంగా ఆహ్వానించి, అంతరాలయ దర్శనం మరియు వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపిర్వో రవి తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యుల ఎన్నిక



పీలేరు ఏప్రిల్ 12 మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా పీలేరు తాలూకా ఎన్నికలు శనివారం సాయంత్రం క్లస్టర్ కార్యాలయంలో చైర్మన్ గురు ప్రసాద్ కన్వీనర్ గంగయ్య గౌడ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో జరిగాయి. అధ్యక్షులుగా ప్రతాప్, కార్యదర్శిగా రమణ నాయక్ కోశాధికారిగా ఖాదర్ బాషా, అసోసియేట్ అధ్యక్షులుగా చిన్నప్ప, ఉపాధ్యక్షులుగా అరుణ,కార్యనిర్వాహకకార్యదర్శిగా హసన్ భాష, ఈసీ మెంబర్లుగా రెడ్డి ప్రసాద్ మాధవి నవకాంత్ ప్రకాష్ కుమార్ మస్తాన్ భార్గవి ప్రమీల కుమారి ధనంజయమ్మ రవి శాంత హేమంత్ నాయక్ యుగంధర్ శకుంతల కవిత చిట్టెమ్మ సుధాకర్ ఉమా శంకర్ రవి నూరుల్లా శివరామిరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

## కరువు నుండి బయట పడాలంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అవసరం

- సీమ లోని ప్రతి ఒక్కరు ఈ ప్రాజెక్టుపై అర్థం చేసుకోవాలి
- కురబలకోట ఎంపీపీ ఎంజి భూదేవి



కురబలకోట, ఏప్రిల్ 12, మనం న్యూస్: కరువు పరిస్థితుల నుండి బయటపడాలంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అత్యంత ఆవశ్యకమని కురబలకోట ఎంపీపీ ఎం.జి భూదేవి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ సాగు తాగునీటి ప్రాజెక్టు గురించి సీఎం చంద్రబాబు పట్టించుకోవడం లేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపివేతతో సీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి కోసం రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్న చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ అభివృద్ధికి కీలకమైన రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా రాయలసీమలో పుట్టిన ప్రతి బిడ్డ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ఏర్పడిందన్నారు. సీమ కరువు పోవాలంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం ఆందోళన చేపట్టక తప్పదన్నారు

## భారతీయ జనతా పార్టీని బలోపేతం చేద్దాం!

- ఐరాల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సునీల్ కుమార్



పూతలపట్టు ఐరాల ఏప్రిల్ 12 మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీని అందరు కలిసి కట్టుగా బలోపేతం చేద్దామని మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సునీల్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐరాల మండలం లొ వివిధ మోర్చాల అధ్యక్షులుగా నియమించడం జరిగిందని ఆదివారం భారతీయ జనతా పార్టీ ఐరాలమండల అధ్యక్షుడు సునీల్ కుమార్ తెలిపారు దేశంలో ఎదురులేని శక్తిగా భారతీయ జనతా పార్టీని శక్తివంతంగా తీర్చిదిద్దినవసరం ఎంతైనా అవసరం ఉందని ఆయన కొనియాడరు మండలంలో ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ అభిమానులు ముందుకు వచ్చి పార్టీ కి చేయూతను అందించాలని ఆయన కోరారు జనతా పార్టీ ఐరాల మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో వివిధ మోర్చాల అధ్యక్షులను ప్రకటించడం జజరిగిందన్నారుఐరాల మండలం యువ మోర్చా అధ్యక్షుడుగా ఏ.ఎం. నవీన్, ఓ బి సి మోర్చా అధ్యక్షుడుగా కే.ఈశ్వరయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎం.బుజ్జి, మైనారిటీ మోర్చా అధ్యక్షురాలు ఎస్.రోషిని, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి.గిరి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎస్.లవకుమార్, గిరిజన మోర్చా అధ్యక్షుడు జి.సుబ్రహ్మణ్యం, వీరిని మండల కార్యవర్గ సమావేశం నిర్వహించి మండల మోర్చా ల అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు.ముఖ్యఅతిథిగా బిజెపి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా మైనారిటీ మోర్చా ఇన్చార్జి కేవీ చంద్రమోహన్ విచ్చేశారు వీరితో పాటు రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి ఎం.ఆదినారాయణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎం.కుమార్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సి చిట్టిబాబు, ఓబీసీ జిల్లా నాయకులు కెవి రమణ,మండల ప్రధాన కార్యదర్శి సి అశోక్, మండల కార్యదర్శి బి ప్రకాష్, సి.శేఖర్, కార్యవర్గ సభ్యుడు కే కార్తీక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెట్టిపాలెంలో రక్తదాన శిబిరం విజయవంతం




శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12, మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని జెట్టిపాలెం ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాన్ని రాజస్థాన్ నవయువక్ మండల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎంజీఎం ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో సుమారు 60 మంది వరకు రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు మరియు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల జైన్, అనిల్ కుమార్ జైన్, ఎంజీఎం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.శిబిరం విజయవంతానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.




## నేడు 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి'

తిరుపతి, ఏప్రిల్ 12: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13వ తేదీన ఉదయం 10:00 గం||ల నుంచి మధ్యాహ్నం 12:30 గం||ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

**సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ**

డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం||ల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చు.తిరుపతి: 8712652679చిత్తూరు: 7993147979నెల్లూరు: 08612320427అన్నమయ్య: 9440817449కడప: 08562242457కర్నూలు: 7382614308నంద్యాల: 7382618976అనంతపురం: 9154790350శ్రీసత్యసాయి: 9963707847

## ఏడు గంగమ్మల అమ్మవారికి వెండి కిరీటం విరాళం




శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన శ్రీ ఏడు గంగమ్మల అమ్మవారికి పట్టణ వాస్తవ్యురాలు వి. కామేశ్వరి సుమారు లక్ష రూపాయల విలువ చేసే వెండి కిరీటాన్ని విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.కె. వెంకటేశులుకు కిరీటాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, అనుబంధ ఆలయాల ఇన్చార్జి లక్ష్మయ్య,జెఏ పాల్గొన్నారు.

## జనసేన కోసం పాటుపడతా కార్యకర్తలే పార్టీకి బలం బలగం

- సద్దికూటి హరినాథ్



కురబలకోట, ఏప్రిల్ 12, మనం న్యూస్: మారుమూల గ్రామాల నుంచి జనసేన పార్టీని బలోపేతం చేసి ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించే దిశగా కృషి చేస్తానని తంబళ్లపల్లె నియోజకవర్గ నాయకుడు సద్దికూటి హరినాథ్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూజనసేన పార్టీకి బలం కార్యకర్తలేనని, వారి అండదండలతోనే పార్టీ గ్రామ పంచాయతీ స్థాయి నుంచి బలపడుతుందని అన్నారు. పార్టీలో కొత్తగా చేరే వారిని సగౌరవంగా ఆహ్వానిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ గ్రామ గ్రామాన పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం తాను ఎప్పటికీ కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేయడం తన ధ్యేయమని చెప్పారు. సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారం చూపే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారని కొనియాడారు. సినీ రంగంలోనూ, ప్రజా సేవలోనూ చెక్కుచెదరని అభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడిగా ఆయన నిలిచారని హరినాథ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన శాఖలపై పూర్తి పట్టు సాధించి తనదైన ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటినుంచే గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల మద్దతు పొందాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు చేర్చే విధంగా కృషి చేయాలని సూచించారు.సీనియర్ నాయకులను కలుపుకుని కొత్తవారిని ఆహ్వానిస్తూ ఐకమత్యంగా పార్టీ కోసం పోరాడుతానని హరినాథ్ తెలిపారు. పార్టీ ఆదేశాలే తనకు శిరోధార్యమని, జనసేన అభివృద్ధే తన లక్ష్యమని అన్నారు

## అవినీతి అధికారులను కూటమి ప్రభుత్వం కట్టడి చేయాలి

- టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు ఓవీ రమణ



తిరుపతి, ఏప్రిల్ 12, మనం న్యూస్: మంచి ప్రభుత్వమని చెపుతున్న కూటమి పాలనలో అవినీతి అధికారులను కట్టడి చేయాలని టిడిపి నేత, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు ఓవీ రమణ అన్నారు. ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లోని కొందరు అధికారుల పెత్తనం ఇప్పటికి ఇంకా కొనసాగుతోం దన్నారు. హౌసింగ్ శాఖ లోని ఒక ఉన్నతాధికారి అవినీతికి తాను కూడా భాదితుడినన్నారు.రూ. 90 లక్షలు బిల్లు మంజూరు కొరకు లంచం ఇవ్వాల్సిందేనని ఆ.. అధికారి నా బిల్లు పక్కన పెట్టాడని..ఆడవాళ్ళతో మాట్లాడి సెటిల్ చేసుకోమంటున్నాడని అయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం ప్రభుత్వం కోసం కాపు కాసిన వారికి అన్యాయం జరుగు తుందన్నారు. రానున్న 3 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం బాగుండాలని కోరుకుంటున్నామని అయితే అలాంటి పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. ప్రభుత్వానికి పాలనపై పట్టు లేదని స్పష్టం అవుతోందన్నారు. లంచం కోసం పాకులాడే అధికారులపై చర్యలెందుకు లేవని అయన ప్రశ్నించారు. కమ్మగా భజన చేసే వారికి మాత్రమే ప్రభుత్వం కమ్మగా ఉందన్నారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న వారిని బానిసలుగా కాకుండా నాయకులుగా చూడలని అయన కోరారు.10 నెలలుగా బిల్లు రాలేదని పార్టీ పెద్దలకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ఇలాంటి అధికారులపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాల్సిన అవసరముందని ఆయన అన్నారు.



## భూమిని కొనుగోలు చేశాం

- కోర్టు ఉత్తర్వులు పొంది ఉన్నాము.
- మోహిత్ రెడ్డి ఆరోపణలు అవాస్తవం - శివయ్య .

తిరుపతి ప్రెస్ క్లబ్ ఏప్రిల్ 12 మనం న్యూస్ : తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం గ్రామ లెక్క దాకాలలో 135/1లో ఎ5.98 సెంట్ల భూమికి సంబంధించి తాము కొనుగోలు చేశామని, ఇందుకు సంబంధించి కోర్టు నుండి ఉత్తర్వులు కూడా తమ వద్ద ఉన్నాయని గ్రామస్తులు శివయ్య, రామచంద్రయ్య తెలిపారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో గ్రామస్తులతో కలిసి మాట్లాడుతూ . 2000 సంవత్సరంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ ద్వారా ఇనాందారు శ్రీనివాసన్ కు రైత్వారి పట్టాను మంజూరు చేశారన్నారు. ఆయన వారసుల నుండి తాము భూమిని కొనుగోలు చేశామన్నారు. ఈ సర్వే నంబర్లోని ఎ7.98 సెంట్లు రెండు ఎకరాలు పాఠశాల వినియోగానికి అప్పుడే అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. 27 సెంట్లు భూమిని స్వర్ణముఖి నది మార్గం కోసం విడిచి పెట్టడం జరిగిందన్నారు. మిగిలిన భూమిని గ్రామస్తులలో 12 మంది శ్రీనివాసన్ వారసుల నుండి కొనుగోలు చేసి 2019లో హైకోర్టు ఉత్తరం మేరకు పట్టాలు పొందడానికి అర్హత సాధించామన్నారు. ఇటీవల అడంగల్ కాపీలలో తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడ గాని తాము భూ ఆక్రమణకు పాల్పడలేదని స్పష్టం చేశారు. ఇందులో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి గానీ ఎటువంటి సంబంధం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమకు సంబంధించిన భూమిపై మాట్లాడాలని విషయం కూడా తమకు తెలియదని, కేవలం మోహిత్ రెడ్డి చేసిన ఆరోపణలకు మాత్రమే తమ స్పందించమన్నారు. ఈ సమావేశంలో లీలావతమ్మ, చెంగల్రాయులు, దేశిరెడ్డి, నాగభూషణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణులతో కలిసి ప్రమాణ స్వీకారానికి అటహాసంగా బయలుదేరిన అధ్యక్షుడు శివ కృష్ణమ నాయుడు( సతీష్)



పిచ్చాటూరు ఏప్రిల్ 12 మనం న్యూస: పిచ్చాటూరు మండల టిడిపి నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారాన్ని నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో చేయడానికి శివ కృష్ణమ నాయుడు ఆదివారం ఉదయం కీలపూడి నుండి అట్టహాసంగా టిడిపి శ్రేణులు నాయకులతో కలిసి బయలుదేరి పిచ్చాటూరు పట్టణం మీదుగా వెళ్లారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించుకుని సత్తి వేడు నియోజ కవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తో కలిసి భారీ సంఖ్యలో కార్ల లలో ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా శివ కృష్ణమా నాయుడు(( సతీష్) మాట్లాడుతూ పిచ్చాటూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుక వస్తానన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సమైక్యంగా పార్టీ శ్రేయస్సు గేయంగా ముందుకెళ్తానన్నారు. కార్యక్రమంలో సురుటుపల్లి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పద్మనాభ రాజు, మాజీ టిడిపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సతీష్ నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, కూటమి నేతలు వందల సంఖ్యలో బయలుదేరి ర్యాలీగా వెళ్లారు. ఫోటో ప్రమాణ స్వీకారోత్సవానికి పార్టీ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి తో కలిసి ర్యాలీగా వెళుతున్న టిడిపి నూతన మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణమ నాయుడు

## రాళ్ళబూదుగూరు పంచాయతీ లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



శాంతిపురం మండలం ఏప్రిల్ 12 మనం న్యూస్ : పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ ఇతర ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ.... ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సుమారు రూ 86 వేల రూపాయల చెక్కులను రాళ్ళబూదుగూరు పంచాయతీ బండతిప్పనపల్లి చెందిన బాధితులకు తెలుగుదేశం పార్టీ నేతలు పంపిణీ చేశారు.ఆరోగ్య సంరక్షణ ఇతర ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంజూరు కాబడిన చెక్కులను నాయకులు బాధిత వ్యక్తుల గ్రామాలకు వెళ్లి వారి ఇంటి వద్దనే సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పంపిణీ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాళ్ళబూదుగూరు పంచాయతీ యూనిట్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మని మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజలు అనారోగ్యానికి గురై వైద్యానికి అధిక మొత్తం చెల్లించి ఇబ్బంది పడుతుండటాన్ని చూసి ఇంటికి పెద్ద దిక్కుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం సహాయ నిధి నుంచి నిధులు విడుదల చేస్తూ అందుకుంటున్నారని చెప్పారు. ప్రజల సేవలు ఎల్లప్పుడు ముందు ఉండే తెలుగుదేశం పార్టీని ఎల్లవేళలా ప్రజలు ఆదరణ చూపాలని ఎల్లప్పుడూ ఇదే ప్రభుత్వం కొనసాగేలా చేయాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో ఇలాంటి మంచి ప్రభుత్వం ఉంటే ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ కష్టాలలో ఉన్న మమ్మలను ఆర్థికంగా ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఎల్లప్పుడు విధేయులుగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పార్టీ అధ్యక్షులు జయరాజ్, నాయకులు కుమార్, మురళి,రమేష్, శ్రీనివాసులు, నారాయణ, పరమశివమరియు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## షేక్ మియాన్నా కు నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే బి ఎమ్ ఎస్ ఆర్.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12,మనం న్యూస్. పట్టణంలోని 21వ వార్డుకు చెందిన మైనార్టీ నాయకులు షేక్ మియాన్నా ఆకస్మికంగా మృతి చెందారు. ఆదివారం ఆయన పార్థీవదేహానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.నివాళుల ర్పించిన వారిలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, శ్రీవారి సురేష్,బావాజీ, అబ్బు,ఫయాజ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండలాల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం



సత్యవేడు, ఏప్రిల్ 12,మనం న్యూస్; సత్యవేడు నియోజ కవర్గం లో నూతనంగా నియమితులైన ఏడు మండలాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం స్థానిక వికేయం కల్యాణ మండపంలో తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి అధ్యక్షతన, సత్యవేడు నియోజకవర్గ టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీకి అధ్యక్షురాలు పనబాక లక్ష్మి నియోజ కవర్గంలోని ఏడు మండలాలకు చెందిన నూతన మండల అధ్యక్షులు శివ కుమార్ నాయుడు(సత్యవేడు), మునస్వామి యాదవ్( కే వి బి పురం),ప్రణీత్ రెడ్డి (నాగలా పురం),సతీష్ నాయుడు (పిచ్చాటూరు),గిరిబాబు (నారాయణవనం),యుగంధర్ రెడ్డి (వరదయ్యపాలెం) చెంచు రామానాయుడు (బుచ్చినాయుడుకండ్రిగ) చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్,మాజీ ఎమ్మెల్యే హేమలత,స్థానిక జడ్పీటిసి విజయలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి మాట్లాడుతూ టిడిపి మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ అందర్నీ సమన్వయం చేసుకుంటూ పార్టీలో అంతర్గత విభేదాలకు తావు లేకుండా డాలన్నారు.టిడిపి(కూటమి) ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేసిన పథకాలను ప్రజల మధ్యలోకి తీసుకెళ్లి పార్టీ బలోపే తానికి కృషి చేయాలన్నారు. నూతనంగా నియమతులైన మండల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గం టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి మండల అధ్యక్షులుగా పదవులను స్వీకరించిన వారికి మరింత బాధ్యత పెరిగిందన్నారు.బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంలో ఆయా మండల అధ్యక్షులు కీలకంగా వ్యవహ రించాలని సూచించారు.పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న పలు విషయాలను ప్రస్తావించారు.సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది కొరతను తీర్చడానికి ప్రత్యేకంగా జీవోను జారీ చేసి నియోజవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడిగింది చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు..దీన్ని దృష్టిలో ఉంచుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలని ఆకాంక్షించారు. టిడిపి మండలాధ్యక్షుడు నియామకంలో కొందరికి అవకాశం రాలేదని నిరాశ పడవద్దని, వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు. పార్టీలో అంకితభావంతో పనిచేసే వారికి తప్పకుండా గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సత్యవేడు మండల నూతన టిడిపి మండల అధ్యక్షునిగా నియమతులైన పరుచూరి శివకుమార్ను మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పలువురు సన్మానించి అభినంద నలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పరమశివం శివయ్య చికెన్ చిన్న సునీల్ జైన్ మోహన్ రెడ్డి రామానుజుల నాయుడు మస్తాన్ శరత్( పేరడం),తులసి( మదనం వేడు),పృధ్వి మరియు నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుష్కరాలకు గోదావరి జిల్లాల్లోని పురాతన ఆలయాల అభివృద్ధి - రూ.25 కోట్లతో పనులు

- మంత్రి ఆనం



రాష్ట్రంలో గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగను న్నాయి. ఈ పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. వచ్చే గోదావరి పుష్కరాలకు కోనసీమ జిల్లాలోని పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుకి కృష్ణ, గోదావరి పుష్కరాలు నిర్వహించడంలో విశేష అనుభవం ఉందని ఆయన ఆధ్వర్యంలోనే మరోసారి విజయవం తంగా నిర్వహిస్తామని చెప్పారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు గోదావరి పుష్కరాలలో పుణ్యస్నానాలు ఆచరి స్తారని అంచనా వేశారు. అందుకు తగ్గట్లుగానే పనులు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాజమ హేంద్రవరంలో చెప్పారు.పుష్కరాలకు గోదావరి జిల్లాల్లోని పురాతన ఆలయాల అభివృద్ధి - రూ.25 కోట్లతో పనులు: మంత్రి ఆనం (ETV)కోటిలింగాల ఘాట్ పందిరి మహదేవుని సత్రం వద్ద 9 కోట్ల 55 లక్షల రూపాయలు నిధులతో చేపట్టిన ఆరు పనులకు ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరుతో కలిసి మంత్రి ఆనం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గోదావరి జిల్లాలో 43 ఆలయాల్లో రూ. 51 కోట్ల 79 లక్షలు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి రామనారాయణ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా గోదావరి మహా పుష్కరాలకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి 200 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రికి ఎమ్మెల్సీ సోమిరాజు సూచించారు.రూ.23 కోట్లతో 18 ఆలయాల అభివృద్ధి: అనంతరం అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వాడపల్లి, మందపల్లి శనేశ్వరస్వామి ఆలయాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రూ.16.20 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద రూ.12 కోట్లతో నిర్మించనున్న 54 గదులు, 4 డార్మెట్రీలతో శ్రీనివాసం నిర్మాణానికి, మందపల్లి మందేశ్వర శనీశ్వరస్వామివారి ఆలయం వద్ద రూ.3 కోట్లతో నిర్మించనున్న తైలాభిషేకం భవనం, రూ.1.20 కోట్లతో నిర్మించనున్న శాశ్వత అన్నదాన భవనం నిర్మాణానికి మంత్రి ఆనం శంకుస్థాపనలు చేశారు.ఈ క్రమంలో మంత్రి ఆనం మాట్లాడుతూ గోదావరి పుష్కరాల కోసం జిల్లాలో రూ.23 కోట్ల 79 లక్షలతో 18 ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కామన్ గుడ్ ఫండ్ కింద 24 ఆలయాలకు రూ.25 కోట్లుతో పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధూప దీప నైవేద్యాలకు 202 ఆలయాలకు రూ.10,000 చొప్పున రూ.2 కోట్ల 42 లక్షలు ప్రతి నెల విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, దేవాదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్, కూటమి నేతలు పాల్గొన్నారు.10 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు : మరోవైపు గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనుండగా, వీటిలో కీలక రోజుల్లో (పీక్ డేస్) సగటున కోటి మంది చొప్పున పుష్కర స్నానాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలు మొదలయ్యే రోజు, చివరి రోజు, వారాంతాలైన శని, ఆదివారాలు, అమావాస్య రోజున సుమారు కోటి మంది చొప్పున భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు.ఆరు జిల్లాల పరిధిలో మొత్తంగా ఏర్పాటుచేసే ఘాట్లలో సుమారు 8 నుంచి 10 కోట్ల మంది పుణ్యస్నానాలు చేస్తారని అధికారులు లెక్కలు వేశారు. 2015స సంవత్సరంలో జరిగిన పుష్కరాల్లో దాదాపు 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేశారు. అత్యధికంగా 2015వ సంవత్సరం జులై 18న 58.26 లక్షలు, 19వ తేదీన 56.23 లక్షల మంది భక్తులు వచ్చారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రత్యేక ఏర్పాట్ల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు జయంతి సందర్భంగా గ్రంథాల ప్రచారం



కుప్పం, ఏప్రిల్ 12 : చిత్తూరు జిల్లా, కుప్పం మండలం అత్తూరు గ్రామంలో త్రైతసిద్ధాంతం - ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక, కుప్పం కమిటీ ఆధ్వర్యంలో త్రైత గ్రంథాల ప్రచార కార్యక్రమం కొనసాగింది. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల జయంతి (ఏప్రిల్ 5) ను పురస్కరించుకుని ఆయన రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీ తతో పాటు 100కు పైగా త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కుప్పం కమిటీ అధ్యక్షులు కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గొప్ప ఆధ్యాత్మిక గురువుగా, త్రైత సిద్ధాంత కర్తగా విశేష కీర్తి పొందినట్లు తెలిపారు. హిందూ, క్రైస్తవ, ఇస్లాం మత గ్రంథాలైన భగవద్గీత, బైబిల్, ఖురాన్ లలోని అంశాలను శాస్త్రీయంగా విశ్లేషిస్తూ 100కు పైగా గ్రంథాలు రచించిన మహనీయుడని కొనియాడారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తూ త్రైత సిద్ధాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, మానవాళికి మోక్ష మార్గాన్ని చూపించిన గురువని అన్నారు. ఆయన రచనలు, ప్రసంగాలు నేటి ఆధ్యాత్మిక మార్గాన్ని సరైన దిశలో నడిపిస్తున్నాయని వివరించారు. 2021లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి ఆయనకు అవార్డు లభించడం ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ గ్రంథాలను ప్రతి ఒక్కరూ చదివి, అర్థం చేసుకుని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం - ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ సభ్యులు ప్రకాష్, శరవణ, శశాంక్, లోకేష్, పురుషోత్తం, రితీష్ కుమార్, వాణి, ఇందిరా, పూజ, వెంకటలక్ష్మి, బిందు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో డంపింగ్ యార్డ్ శుభ్రపరిచే పనులు వేగవంతం

- నెలాఖరులోగా శుభ్రత పూర్తి
- మే నెలలో ఎం ఆర్ ఎఫ్ సెంటర్ ఏర్పాటు



కుప్పం, ఏప్రిల్ 12 : కుప్పం పట్టణంలోని డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన చెత్తను శుభ్రపరిచే పనులు వేగంగా కొనసాగుతు న్నాయి. ఈ నెలాఖరులోగా చెత్తను పూర్తిగా తొలగించి, మే నెలలో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కాలనీలోని 6 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన వ్యర్థాలను రీసైక్లింగ్ సంస్థ ద్వారా వర్గీకరించే ప్రక్రియ జరుగుతోందన్నారు. చెత్తను ఎరువుగా, ప్లాస్టిక్ మరియు ఇతర ప్రమాదకర వ్యర్థాలుగా విడదీస్తున్నట్టు తెలిపారు. చెత్త ద్వారా తయారైన ఎరువును రైతులు తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా తోటల సాగుకు ఇది ఉపయోగ పడుతుందని, ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను రాష్ట్రంలోని సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇకపై పట్టణంలో తడి, పొడి, ప్రమాదకర చెత్తను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఎం.ఆర్.ఎఫ్ సెంటర్ ద్వారా రోజువారీగా చెత్తను ప్రాసెస్ చేసి, సమగ్ర ఘన వ్యర్థ నిర్వహణ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఐటీసీ సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా సుమారు కోటి రూపాయల విలువైన యంత్రాలను అందించినట్టు తెలిపారు. అదనంగా కృష్ణదాసనపల్లి వద్ద ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ కు తడి చెత్తను తరలించే చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.